# అంతరిక్ష పరిశోధనల్లో దూసుకెళ్తున్నాం

## ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కె.రాధాకృష్ణన్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాధాకృష్ణన్

**జగద్గిరిగుట్ట:** అంతరిక్ష పరిశోధనల్లో ముందుకు దూసుకెళ్తున్న దేశాల్లో భారత్ ఒకటని ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కె.రాధాకృష్ణన్ అన్నారు. అంతరిక్షంలో మానవులు సురక్షితంగా ప్రయాణించే విధంగా వాహక నౌకల నిర్మాణ అవసరం ఎంతో ఉందన్నారు. ప్రగతినగర్‌లో సోమవారం జరిగిన ఇన్‌కాయిస్ 20వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హిందూ మహాసముద్ర అధ్యయనానికి రూపొందించిన నూతన ప్రోగ్రాం రీజినల్ అనాలసిస్ ఆఫ్ ఇండియన్ ఓషన్ (ఆర్‌ఏఐఎన్)ను ఆయన ప్రారంభించారు. ఇన్‌కాయిస్ ఆధ్వర్యంలో కోస్ట్‌గార్డు అవసరాలకు రూపొందించిన ఆయిల్ స్పిల్ అడ్వైజరీ టూల్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ టూల్ గురించి క్లుప్తంగా వివరించారు. మానవులకు హాని చేయని రొబోల తయారీ, అంతరిక్షంలో మైక్రోగ్రావిటీని తట్టుకునే క్రమంలో మానవ శరీరంలో ఉత్పన్నమయ్యే మార్పులను రాధాకృష్ణన్ వివరించారు. ప్రపంచ దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. అదే విధంగా మార్స్, ఐస్ వాటర్ అంశాలపై విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా 'ఎక్స్‌ప్లోర్ అవర్ ఓషన్' క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

సాక్షి హైదరాబాద్
Tue, 05 February 2019
https://epaper.sakshi.com/c/3